# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
21 జూలై 2026


# విద్యుత్ కోతలపై బీజేపీ భగ్గుమంది

## రైతులకు నిరంతర విద్యుత్ ఇవ్వాలంటూ ఆకెనపల్లి సబ్‌స్టేషన్ ముట్టడి

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ధర్నా.. అధికారులకు వినతిపత్రం

గోదావరిఖని జూలై 20 (నినాదం): అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్ నాయకత్వంలో చేపట్టిన ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు."రైతుకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైంది"ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, వ్యవసాయ రంగం దేశానికి వెన్నెముక లాంటిదని పేర్కొన్నారు. అలాంటి రైతులకు అవసరమైన సమయంలో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలతో రైతులు పంటలను కాపాడుకునేందుకు రాత్రింబవళ్లు పొలాల వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**రైతుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తాం**

మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్ మాట్లాడుతూ,



సాగునీటి కోసం విద్యుత్‌పై ఆధారపడిన రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన ఆయన, సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు భారతీయ జనతా పార్టీ తరఫున ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

**ఏఈ, ఎమ్మార్వోకు వినతిపత్రం**

ధర్నా అనంతరం ఆకెనపల్లి విద్యుత్ శాఖ ఏఈ శంకరయ్య, అంతర్గాం ఎమ్మార్వో పడాల ప్రసాద్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయానికి నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు రైతులు




ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ గౌడ్, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, అంతర్గాం మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్‌తో పాటు జక్కన బాలు, గోల్లూరి పురుషోత్తం, ధర్మాజీ శ్రీనివాస్, మీడివెల్లి అంజి, గుర్రాల మహేష్, తీగుట్ల నవీన్, దుంపేటి రాజు, శ్రీకాంత్, గద్దల మహేష్, కారుకూరి భరత్, తోటపల్లి శ్రీకాంత్, పైడిపల్లి విజయ్ గౌడ్, మాడ ప్రభాకర్, పరకాల మురళి, కొట్టె ప్రవీణ్, సంతోష్, జక్కుల పద్మ-ప్రవీణ్, అందె రాజ్‌కుమార్ చారి, బుంగ మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు దేవపంగు బాబు మరణం

# మీడియా రంగానికి తీరని లోటు

## ఆయన సేవలు చిరస్మరణీయం

## మాకం కమని కుమారి, నరసింహారావు, మన్నెం శ్రీనివాస్ రెడ్డి

హుజూర్ నగర్, (మఠంపల్లి) జూలై 20: సీనియర్ జర్నలిస్టు దేవపంగు బాబు అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆయన మరణం మీడియా రంగానికి తీరని లోటని సర్పంచ్ మాకం కమని కుమారి నర్సింహారావు బి ఆర్ ఎస్ నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజాయితీ, నిబద్ధత, ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసిన దేవపంగు బాబు సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.
ప్రజల గొంతుకగా నిలిచి, సామాన్యుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. జర్నలిజం విలువలను కాపాడుతూ యువ జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచిన ఆయన సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని తెలిపారు.
దేవపంగు బాబు కుటుంబ సభ్యులకు



ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సర్పంచ్ మాకం నరసింహారావు ఘనంగా నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాణబోతుల శ్రీనివాస్ రెడ్డి, మఠంపల్లి ఉప సర్పంచ్ కొత్తపల్లి శౌరి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోతు భీముడు, సేవాలాల్ కన్వీనర్ బానోతు తులసిరాం నాయక్ గుర్రంపోడు తండా సర్పంచ్ మూడవత్ యాన్కో నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుజ్జి నాయక్,చింటూ కుక్కల వెంకన్న, దేవపొంగు అచ్చయ్య, మామిడి జోజి,కుక్కల అంజి,కుక్కల వెంకన్న , ఇరుగు ప్రభు మొదలైన వారు పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది.




# పీజీఐలో సత్తా చాటిన మంచిర్యాల

మంచిర్యాల, జులై 20 (నినాదం): పర్ ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో మంచిర్యాల జిల్లా రెండవ ర్యాంక్ సాధించింది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాదులో జిల్లా విద్యాధికారులకు, జిల్లా సెక్టోరల్ అధికారులకు, ఎంపిక చేసిన ఎంఈఓ,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మరియు సీఆర్పి లకు పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ర్యాంకింగ్ పై జులై 20 మరియు 21వ తేదీలలో నిర్వహిస్తున్న రెండు రోజుల అవగాహన తరగతులను పాఠశాల విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ 2025 -26 విద్యా సంవత్సరంలో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ విద్యను అందిస్తున్న విద్యా సంస్థల సమగ్ర పనితీరు ఆధారంగా రాష్ట్రాలు మరియు జిల్లాల పనితీరును మదింపు చేస్తూ ఇటీవల విడుదల చేసిన పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ర్యాంక్ లలో తెలంగాణ రాష్ట్రంలో 360 స్కోర్ తో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాశాఖ సిబ్బందిని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీ డాక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ గారు అభినందిస్తూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు జిల్లా విద్యాధికారి శ్రీ పి చంద్రయ్య ఐఏఎస్ గారి తరఫున జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు శ్రీ ఎం భరత్ కుమార్, శ్రీ జంబోజు సత్తయ్య, రాజ్ కుమార్లను శాలువాతో మరియు జ్ఞాపికతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి డైరెక్టర్ శ్రీ గాజర్ల రమేష్ గారు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవనీయ జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ ఐఏఎస్ గారు ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలల్లో , కేజీబీవీ మరియు ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాలలో వివిధ పథకాల కింద కోట్ల కొద్దీ రూపాయలు వెచ్చించి మౌలిక వసతుల కల్పనకు చేసిన విశేష కృషిని మరియు రాష్ట్రంలో ఏ జిల్లాలో నిర్వహించనీ విధంగా మంచిర్యాల జిల్లా అత్యధిక ప్యానల్ ఇన్స్పెక్షన్స్ నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ గారి కృషిని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ నవీన్ నికోలస్ ఐఏఎస్ అభినందించారు. అలాగే రాష్ట్రంలో అత్యధిక విద్యార్థుల నమోదు శాతాన్ని మరియు అభ్యసనా ఫలితాల సాధనలో ముందంజ లో ఉండేలా కృషి చేసిన గౌరవనీయ అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి శ్రీ పి చంద్రయ్య ఐఏఎస్ గారిని ప్రత్యేకంగా ప్రశంసించడం జరిగినది. జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారులు సమిష్టి కృషితో, సహకార స్ఫూర్తితో, లక్ష్యాత్మక విధానాలతో కృషి చేస్తే ఇలాంటి అద్భుతమైన ఫలితాలు సాధిస్తారని విశేషంగా ప్రస్తావిస్తూ పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ర్యాంకులో రాష్ట్రంలో తొలి స్థానంలో నిలిచిన జనగామ జిల్లా మరియు ద్వితీయ స్థానంలో నిలిచిన మంచిర్యాల జిల్లా కలెక్టర్లను, అదనపు కలెక్టర్లను, జిల్లా విద్యాధికారులను, జిల్లా సెక్టోరల్ అధికారులను, మండల విద్యాధికారులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను, అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, సమగ్ర శిక్ష సిబ్బందిని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి డైరెక్టర్ శ్రీ గాజర్ల రమేష్ గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. ఈ అవగాహన తరగతులలో మరియు సన్మాన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుండి శ్రీ రాథోడ్ రమేష్, మండల విద్యాధికారి ,మందమర్రి ,పి శ్రీనివాస్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జైపూర్, రమేష్ సీఆర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలగనూరు లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో కరపత్రాలను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్

ములకలపల్లి, జూలై 20 (నినాదం న్యూస్): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అశ్వరావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ నెల 26 న ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల మరియు జిల్లా ఎస్సీ సెల్ నూతన కార్యవర్గ కమిటీల పదవీ స్వీకార మహోత్సవం సందర్భంగా రూపొందించిన కరపత్రాలను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ, పదవీ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్, మనకొండూరు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బూసి పాండురంగ జిల్లా జనరల్ సెక్రటరీ భారతి, సెక్రటరీ జగదీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ దిశ కమిటీ సభ్యురాలు ఏసుమణి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, తగరం రాజేష్, ధారా రవి, చేపల మడుగు రాములు, పాలకుర్తి రవి, తనగల తిరుపతిరావు, ఇనుపనూరి జమలయ్య, కొండ్రు చిన్న వెంకటేశ్వర్లు, సాధాశివా తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడికి ఆత్మీయ సన్మానం





జమ్మికుంట, జులై 21 (నినాదం) ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గంలో చోటు సంపాదించుకున్న పటానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త హీరో షోరూం యజమాని ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్ ను బీఎస్పీ నాయకుల తోపాటు పలువురు వ్యాపారులు ఘనంగా సన్మానించారు. సోమవారం పట్టణంలోని తన షో రూమ్ లో రాజేంద్రప్రసాద్ ను కేశవపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారులు బోయినపల్లి తిరుపతిరావు ప్రభాకర్ రావు లు రాజేంద్రప్రసాద్ ను శాల్వా తో ఘనంగా సన్మానించారు. అనంతరం భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**బీఎస్పీ నాయకుల ఆత్మీయ సన్మానం**

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీ లో బాధ్యతలు చేపట్టిన రాజేంద్రప్రసాద్ ను బహుజన సమాజ్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణానికి చెందిన పవన్ మోటార్స్ షోరూం అధినేత రాజేంద్రప్రసాద్ ఆర్యవైశ్య సంఘం స్టేట్ పొలిటికల్ రింగ్ ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చందా రాజు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ అంబాల ప్రభాకర్ సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ బీఎస్పీ నాయకులు మారపల్లి మొగులయ్య గరిగ చంద్రయ్య మామిండ్ల మల్లయ్య బీఎస్పీ సోషల్ మీడియా హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు

# కాకతీయనగర్ ఇంట్లో చోరీ

## 3.5 తులాల బంగారం వెండి ఆభరణాలు అపహరణ

## కేసు నమోదు చేసిన ఎస్ఐ.రంజిత్

కామారెడ్డి రూరల్,జూలై 20 (నినాదం): పోలీసులు నిఘా పెడుతున్నప్పటికి చోరీలు ఆగడం లేదు.దొంగలు చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. తాజాగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని కాకతీయ నగర్ కాలనీలో ఓ విద్యుత్ ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది.సదాశివనగర్ మండలం లో ఏఈగా పనిచేస్తున్న గంగాధర్ ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆదివారం సదరు ఉద్యోగి కుటుంబంతో కలిసి గంభీరావుపేటలో బంధువుల ఇంట్లో ఫంక్షన్కు వెళ్లారు.సోమవారం ఇంటికి తిరిగి వచ్చి చూసే సరికి ఇంటితాళం పగులగొట్టి ఉండడాన్ని గమనించి పోలీసు లకు ఫిర్యాదు చేశారు.ఇంట్లోని బీరువాలో ఉంచిన 3 తులాల బంగారు గొలుసు,20 తులాల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు.పోలీసులు క్లూస్ టీం ద్వారా వివరాలు సేక రించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## పెబ్బేర్ మహిళా పాలిటెక్నిక్‌లో కళాశాలలో

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



పెబ్బేర్, జూలై 20 (నినాదం): రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పెబ్బేర్ మహిళా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వివరాల ప్రకారం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో 2, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో 4, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో 3, ఇంగ్లీష్‌లో 1, గణితంలో 1, భౌతిక శాస్త్రంలో 1, రసాయన శాస్త్రంలో 1 చొప్పున మొత్తం 13 అతిథి అధ్యాపక పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో ఎంఏ, ఎమ్మెస్సీ, బీటెక్, ఎంటెక్ లేదా పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలలోపు కళాశాలలో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అనంతరం ఈ నెల 24వ తేదీ శుక్రవారం నిర్వహించే మౌఖిక పరీక్షకు అభ్యర్థులు అన్ని విద్యార్హతల ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు రంగు ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8096907523 నంబర్‌లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ జయచంద్ర కోరారు.

# చింతపల్లి ప్రమాద బాధితులకు బట్టు పరామర్శ, ఆర్థిక సహాయం

మనగల్లు, జూలై 20(నినాదం): ఆమనగల్ మండలం చింతపల్లి వద్ద నిన్న జరిగిన ఆటో-కారు ప్రమాదంలో గాయపడిన బాధితులను మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బట్టు అనురాధ కిషన్ రెడ్డి పరామర్శించారు. మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పోలె నరసమ్మ, పడాల కాశమ్మ, పడాల జంగమ్మ, పడాల మైసమ్మ, పడాల యాదమ్మ, పోలే బిక్కమ, ఈర్లపల్లి ఇందిరమ్మ, హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న పడాల లక్ష్మమ్మ ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ప్రతి బాధితురాలి కుటుంబానికి రూ. 5,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు





## ఎమ్మెల్యేతో కరపత్రాలను ఆవిష్కరించిన

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్

ములకలపల్లి , జూలై 20 ( నినాదం): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అశ్వరావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ నెల 26 న ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల జిల్లా ఎస్సీ సెల్ నూతన కార్యవర్గ కమిటీల పదవీ స్వీకార మహోత్సవం సందర్భంగా రూపొందించిన కరపత్రాలను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ, పదవీ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్, మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బూసి పాండురంగ జిల్లా జనరల్ సెక్రటరీ భారతి, సెక్రటరీ జగదీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ దిశ కమిటీ సభ్యురాలు ఏసుమణి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, తగరం రాజేష్, ధారా రవి, చేపల మడుగు రాములు, పాలకుర్తి రవి, తనగల తిరుపతిరావు, ఇనుపనూరి జమలయ్య, కొండ్రు చిన్న వెంకటేశ్వర్లు, సాధాశివా తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్యే జారె







**ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఏర్పాట్లను ఆకస్మిక పరిశీలన...**

**ఎస్సీ కమిటీ సమావేశంలో భాగస్వామ్యం...**

**ప్రమాదానికి గురైన కాంగ్రెస్ నాయకుడి పరామర్శ...**

**సెంట్రల్ లైటింగ్ పనుల పరిశీలన..**

అశ్వారావుపేట, జూలై 20(నినాదం): తన నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు నాణ్యమైన శిక్షణ అందించి, వారి స్వయం సమృద్ధికి మరియు మెరుగైన ఉద్యోగ అవకాశాలకు బాటలు వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా తొలుత స్థానిక గిరిజన భవన్‌ను సందర్శించారు. అనంతరం ఐటీడీఏ భద్రాచలం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం త్వరలో ప్రారంభం కానున్న 'ఉచిత ఉపాధి మరియు ఉద్యోగ శిక్షణా కార్యక్రమాల' ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణకు కావలసిన వసతులు, తరగతి గదుల నిర్వహణపై అధికారులతో చర్చించారు. నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన శిక్షణ అందేలా అన్ని రకాల ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**దళిత వర్గాల అభ్యున్నతికే ప్రాధాన్యత:**

అనంతరం అశ్వారావుపేటలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ జిల్లా మరియు మండల కమిటీ సభ్యుల ముఖ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. దళిత వర్గాల సంక్షేమానికి, వారి సామాజిక అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**అభివృద్ధి పనుల వేగవంతం – నాయకుడి పరామర్శ**

మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణ సౌందర్యీకరణలో భాగంగా చేపట్టిన ఈ పనులను మరింత వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు. అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి రామస్వామి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, పార్టీ మరియు ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

**ప్రజా సంక్షేమమే మా ధ్యేయం..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి, ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఎస్సీ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్, జూపల్లి ప్రమోద్, అప్పారావు, కౌన్సిలర్ మిండా హరిబాబు, కోలా లక్ష్మీనారాయణ, అల్లాడి రామారావు, రమేష్, సత్యనారాయణ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మంగళవారం, తెలంగాణ
21 జులై 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## చైర్పర్సన్ అనన్య చొరవతో బోరుబావి



**వికారాబాద్, జూలై 20(నినాదం ):** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జాంబాపూర్ లో మంచి నీటి సమస్య ఉందని తెలుసుకున్న వికారాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం అనన్య కౌన్సిలర్ గురిబాయ్ నాయక్ అభ్యర్థన మేరకు సోమవారం గ్రామంలో బోరు బావి తవ్వించారు. ఈ నేపథ్యంలో ఆశించిన విధంగా బోరుబావిలో మూడు ఇంచుల నీటి సౌలభ్యం ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బోరు బావి తవ్వకం పనులను వికారాబాద్ ఏ ఎం సీ మాజీ చైర్మన్ రాంచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## శివాలయ నగర్‌లో ఇళ్ల కూల్చివేత తాత్కాలికంగా నిలిపివేత

### బాధితులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ భరోసా





**కుత్బుల్లాపూర్, జూలై 20 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సాయిబాబా నగర్ డివిజన్‌లోని శివాలయ నగర్, సర్వే నంబర్ 49లో నివసిస్తున్న నిరుపేదల ఇళ్లను రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తున్నారన్న సమాచారంతో స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కూల్చివేత పనులు చేపడుతున్న స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్, ఇతర రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో ఆయన మాట్లాడి, నిర్మాణాల కూల్చివేతను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మను చౌదరితో మాట్లాడి బాధితుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రెవెన్యూ అధికారులు కూల్చివేత చర్యలను తాత్కాలికంగా నిలిపివేసి వెనుదిరిగారు. అనంతరం బస్తీవాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు తమ సమస్యపై స్పందించి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాచుపల్లి నూతన సిఐకి పలువురి శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, జులై 20 (నినాదం) :** బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు నూతన సీఐగా బదిలీపై వచ్చి పదవి బాధ్యతలు చేపట్టిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి ఎల్ నాయుడును బాచుపల్లి బి ఆర్ ఎస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీమ్, చంద్రగిరి సతీష్, మాజీ వార్డు సభ్యులు దుసకాంటి వెంకటేష్, ముద్దసాని మహేందర్, పూజారి హనుమయ్య, గుండు, ఖాదరయ్య, నాయకులు గోంగుల శ్రీనివాస్, సయ్యద్ షాన్ నవాబ్ తదితరులతో కలసి డీఎల్ నాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా తో సత్కరించారు.

## అడుప మహేష్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**హన్మకొండ, జూలై20, (నినాదం):** వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా సేవలందించిన అడుప మహేష్ ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే, అందులో భాగంగానే సోమవారం ఆయన పార్థివ దేహానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ఆయూబ్ తదితర కాంగ్రెస్ నాయకులు కలిసి మహేష్ పార్తివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అడుప మహేష్ చూపిన అంకితభావం, నిబద్ధత, సోషల్ మీడియా విభాగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు.

# ఆర్టీసీ రాయితీ మాయాజాలం

జర్నలిస్టుల జేబులకు చిల్లు !

1/3 రాయితీకి మంగళం- సగం ధరకంటే ఎక్కువే వసూలు

ఎక్స్‌ప్రెస్‌లో 55శాతం, ఎలక్ట్రిక్ బస్సుల్లో 60శాతం బాదుడు

బస్సు పాస్‌లో ఒకటి- టికెట్ మిషన్‌లో మరొకటి !

సాఫ్ట్‌వేర్ సాకుతో అదనపు వసూళ్లు

బెంబేలెత్తుతున్న విలేకరులు



**కుత్బుల్లాపూర్, జులై 20 (నినాదం) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకి ఆర్టీసీ షాక్ ఇస్తోంది. జర్నలిస్టులకు ఇచ్చే ప్రయాణ రాయితీల్లో నిశ్శబ్దంగా కోత విధిస్తూ, వారిపై అదనపు భారాలు మోపుతోంది. గతంలో అమలైన 1/3 (మూడో వంతు) రాయితీని కాగితాలకే పరిమితం చేస్తూ, క్షేత్రస్థాయిలో సగం కంటే ఎక్కువ ధరను వసూలు చేస్తుండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టేట్ అక్రిడిటేషన్ నిబంధనల ప్రకారం జర్నలిస్టులకు టికెట్ ధరలో కేవలం 33 నుండి 35 శాతం మాత్రమే వసూలు చేయాలి. కానీ, ప్రస్తుతం ఆర్టీసీ సుమారు 50 శాతం (1/2 ధర) కంటే ఎక్కువే వసూలు చేస్తోంది. బస్సు పాస్‌ల మీద స్పష్టంగా 1/3 రాయితీ అని ముద్రిస్తున్న అధికారులు, టికెట్ ఇష్యూయింగ్ మిషన్లలో (టిమ్స్) మాత్రం ఆ మేరకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయకపోవడమే ఈ దోపిడీకి కారణమని తెలుస్తోంది.

**ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ బస్సుల్లో చుక్కలు.**

సాధారణ పల్లె వెలుగు బస్సుల కంటే ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ సర్వీసుల్లో జర్నలిస్టులకు రాయితీ భారం మరింత భారంగా మారింది. ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో జర్నలిస్టుల నుంచి ఏకంగా 53 శాతం నుండి 55 శాతం వరకు టికెట్ ధర వసూలు చేస్తున్నారు. అంటే రాయితీ 50 శాతం కూడా ఉండటం లేదు. ఎలక్ట్రిక్ బస్సుల్లో పర్యావరణ హితం పేరిట వచ్చిన ఈ బస్సుల్లో జర్నలిస్టులకు అసలైన షాక్ తగులుతోంది. ఇక్కడ ఏకంగా 60 శాతం ధర వసూలు చేస్తూ, కేవలం 40 శాతం రాయితీతోనే సరిపెడుతున్నారు.

**కండక్టర్లతో వాగ్వివాదాలు- మిషన్లదే తప్పు!**

బస్సుల్లో రాయితీపై కండక్టర్లను ప్రశ్నిస్తే మేమేం చేయలేం, మిషన్లలో (టిమ్స్) ఫీడింగ్ ఎలా ఉంటే అలాగే టికెట్ వస్తుందని వారు చేతులెత్తేస్తున్నారు. రాయితీ లెక్కల్లో స్పష్టత లేకపోవడంతో నిరంతరం జర్నలిస్టులకు, కండక్టర్లకు మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. దూరాన్ని బట్టి లెక్కించాల్సిన రాయితీలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వార్తల సేకరణ కోసం జిల్లా కేంద్రాలకు, ఇతర పట్టణాలకు నిరంతరం ప్రయాణించే విలేకరులకు ఈ టికెట్ భారం గుదిబండగా మారింది. అతి తక్కువ జీతాలతో పని చేసే జర్నలిస్టులు, తమ సంపాదనలో ఎక్కువ భాగం ప్రయాణాలకే వెచ్చించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జర్నలిస్టు సంఘాల డిమాండ్.**

ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే స్పందించి అన్ని రకాల బస్సుల్లో (ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ సహా) పాత పద్ధతిలో మూడోవంతు రాయితీని పక్కాగా అమలు చేయాలని జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. యూజర్ చార్జీల నుంచి జర్నలిస్టులకు మినహాయింపు ఇవ్వాలని, టికెట్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ లోపాలను సరిదిద్దాలని కోరుతున్నాయి. ప్రభుత్వ పెద్దలు స్పందించి ఈ రాయితీ కోతకు అడ్డుకట్ట వేయాలని జర్నలిస్టులు కోరుతున్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ ఉంటుంది

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు చెట్టిపల్లి



**ములుగు ప్రతినిధి, జూలై 20 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను, వారి కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగపేట మండలంలోని పూరేడుపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తాటి చిన్ని కుటుంబాన్ని సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. కీర్తిశేషులు తాటి చిన్ని పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన భార్య తాటి లక్ష్మీ, కుమారుడు తాటి వరదయ్యతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షులు అశోక్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, శ్రీ భద్రాచల సీత రామ చంద్ర దేవాలయం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్, జిల్లా నాయకులు తుడి భగవాన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు పాయం అనిత, ములుగు జిల్లాఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఎర్రంగారి సురేష్, డైరెక్టర్స్ బోడ బోరయ్య, మండల నాయకులు గంగినేని శేషగిరి, కాటెబోయిన నరసింహారావు, మీడియా ఇంచార్జ్ బసారీకారి నాగార్జున్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ భూక్య కుమార్, గూడూరు రంజిత్, అజ్మాత్ ఖాన్, పూనెం నర్సయ్య, తోలెం నాగబాబు, యం.డి. జలాల్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎంఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి





### సిపిఎం నాయకుల డిమాండ్



**అమరచింత, జూలై 20 (నినాదం):** అమరచింత దేశాయి మురళీధర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి జీఎస్ గోపి నాయకులు అజయ్ వెంకటేష్, కౌన్సిలర్ మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం అమరచింత పట్టణంలోని డీఎంఆర్ ప్రాథమిక ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్ ను పీహెచ్ సి అప్ గ్రేడ్ చేయాలని డీమాండ్ చేశారు. అమరచింతలోని ప్రభుత్వ హాస్పిటల్ ను సోమవారం సిపిఎం బృందం సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది కిందట హాస్పిటల్ ను సందర్శించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహా. మంత్రివర్యులు వాకిటీ శ్రీహరి ఒక రోజులోనే అమరచింత హాస్పిటల్ ను అప్ గ్రేడ్ చేస్తూ జీవో విడుదల చేస్తామని చెప్పి ఏడాది దాటి వస్తున్న ఇప్పటివరకు పీహెచ్ సి గా అందుబాటులోకి రాలేదని విమర్శించారు. కేవలం నాలుగు బెడ్లు మాత్రమే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు సాయంత్రం నాలుగు వరకే ప్రతిరోజు డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారని రాత్రి సమయాల్లో అత్యవసరం ఉంటే ఆత్మకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్. కు రెఫర్ చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మంత్రివర్యులు స్పందించి ప్రైమరీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసి 24 గంటల పాటు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో రవికుమార్.శ్యామ్ సుందర్ షారుక్ శ్రీను చిన్న అంజి నాగరాజు అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 268 ఫిర్యాదులు

### ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని

### కలెక్టర్ అధికారులకు ఆదేశం



**హనుమకొండ, జులై 20, (నినాదం):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సమస్యలపై స్పందిస్తూ అక్కడే ఉన్న జిల్లా అధికారులతో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసీల్దార్లతో ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు 268 ఫిర్యాదులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ పోర్టల్ లో పరిశీలించాలని, పరిష్కార చర్యలు సంబంధిత శాఖల అధికారులు చేపట్టాలన్నారు . ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, జెడ్పి సీఈవో శేషాద్రి, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సూరారం పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన బాలరాజు

### శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసిన బిజెపి నేతలు



**కుత్బుల్లాపూర్, జులై 20 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాలరాజు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్లా జయశంకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం, శ్రీరాములు, మాధవులు సోమవారం సూరారం పోలీస్ స్టేషన్ నూతన సిఐ బాలరాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కే బాలరాజు సీఐ గా గతంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన సమయంలో, ముఖ్యంగా కరోనా మహమ్మారి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచి శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించారని కొనియాడారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, నిష్పక్షపాతంగా పరిష్కరించే అధికారిగా మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రస్తుతం సూరారం పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు చేపట్టడం స్థానిక ప్రజలకు ఆనందదాయకమని తెలిపారు. ఆయన నాయకత్వంలో సూరారం పరిధిలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు సత్వర న్యాయం, మెరుగైన పోలీసు సేవలు అందుతాయని ప్రజలకు సేవా భావంతో న్యాయం చేయాలని ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి




**కుత్బుల్లాపూర్, జూలై 20 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ కు పలు ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజావాణిలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి వినతి పత్రం అందజేశారు. గాజులరామారం డివిజన్ లోని చిత్తారమ్మ దేవి నగర్ , పి ఎం రెడ్డి నగర్ లో నెలకొన్న పలు సమస్యలపై డిప్యూటీ కమిషనర్ కు వివరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందించారు. సొంటి రెడ్డి పున్నారెడ్డి ప్రజా సమస్యల కోసం ఇచ్చిన వినతిపత్రంపై డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఇచ్చిన పత్రికా ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో చిత్తారమ్మ దేవి నగర్, పీఎం రెడ్డి నగర్ కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ

### హెల్ప్ డెస్క్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



**నాచారం, జులై 20 ( నినాదం ) :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ ఏజెంట్ (బీఎల్ఏ)లు మరియు స్థానిక యువకుల సమన్వయంతో నాచారం సర్కిల్ హెచ్ బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల విషయంలో అందిస్తున్న సేవలను మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ఈ యొక్క హెల్ప్ డెస్క్ గురించి ప్రచార రథం చాటింపు మరియు ఎన్నిమరేషన్ ఫారం నింపడంలో పూర్తి స్థాయిలో ఓటర్లకు సహకరించాలని సూచించారు. ఈ అవకాశాన్ని డివిజన్ వాసులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్ట్ 3తో ముగిసే లోపు ఓటర్ల జాబితాను పక్కాగా గమనించి ఓటు భద్రపరచుకునే బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్ల (బిఎల్ఎ) పైనే కాదు ప్రతి ఓటరు పైన ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుబ్బారెడ్డి, శేఖర్ గౌడ్, శివాజీ, కిరణ్, బాలయ్య గౌడ్, నగేష్, నరేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగళవారం । తెలంగాణ
21 జూలై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కారు బోల్తా.. యువకుడు మృతి..



**జవహర్ నగర్, జులై 20 (నినాదం):**
మితిమీరిన వేగంతో వాహనాన్ని నడపడం వల్ల కారు అదుపుతప్పి ఇంటి ముందు ఉన్న గోడ వాలును ఢీకొని కారు బోల్తా పడడం వల్ల యువకుడు మరణించిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం.... వెల్లంగుల వరుణ్ ( 22) తన స్నేహితులను కలవడానికి ఈనెల 19వ తేదీన సాయంత్రం సైనిక్ పురికి వెళ్లగా అనంతరం 20వ తేదీ ఉదయం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటలకు వరుణ్ తన స్నేహితులతో కలిసి కారులో ఇంటికి తిరిగి వస్తుండగా యాప్రాల్ లోని ఓం శ్రీ సిగ్నెట్ అపార్ట్మెంట్ సమీపంలో అతివేగంగా కారును నడపడం వల్ల కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇంటిముందు గోడ వాలును ఢీకొని కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వరుణ్ కు తీవ్ర గాయాలు కాగా కారులో ఉన్న వరుణ్ స్నేహితులు అలీ, అరుణ్ లకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు వరుణ్ ను అతని స్నేహితులు మరో కారులో చికిత్స నిమిత్తం మిలటరీ హాస్పిటల్ కు తరలిస్తుండగా వరుణ్ మార్గమధ్యలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు వరుణ్ తండ్రి జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలి

- కాలుష్య నియంత్రణతో పాటు విద్యుత్ బిల్లుల భారం తగ్గించేందుకు ప్రజలకు పిలుపు
- నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్, జులై20(నినాదం)**
పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రకృతి సవాళ్లను తగ్గించాలంటే ప్రతి కుటుంబం తమ ఇంటి పైకప్పుపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం అశోక్‌నగర్ కాలనీలో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, సమితి రూపొందించిన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, బొగ్గు, పెట్రోలు, సహజ వాయువు వంటి ఇంధనాల వినియోగం వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని అన్నారు. సౌర విద్యుత్ ద్వారా ఎలాంటి కాలుష్యం ఉత్పత్తి కాకపోవడంతో దీనిని హరిత శక్తిగా పరిగణిస్తారని తెలిపారు. ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా, అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించి ఆర్థిక లాభం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్య ఘర్ యోజన పథకం కింద గృహాలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సుమారు రూ.80 వేల వరకు సబ్సిడీ లభిస్తోందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు గొట్టేముక్కుల ఉమారాణి వెంకటరమణ, వాసాల రమేష్, వంగల పవన్, కొలిపాక శ్రీనివాస్, మానేరు పర్యావరణ సమితి ప్రతినిధులు తోట లక్ష్మణ్ రావు, గంజి స్వరాజ్ బాబు, కొమురవెల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ కౌన్సిలర్ శివకృష్ణకు అరుదైన గౌరవం

**బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా నియామకం**



**చెన్నూర్ జులై 20 ( నినాదం ):**
మంచిర్యాల జిల్లా నూతన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా చెన్నూర్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ శివకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధిష్ఠానం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీలో సుదీర్ఘ అనుభవంశివకృష్ణ మొదటి నుంచి పార్టీ బలోపేతానికి, యువజన విభాగంలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఆయన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రెండు పర్యాయాలు విజయవంతంగా సేవలు అందించారు. అలాగే బీజేవైఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శిగా, ఓబీసీ మోర్చా మండల మరియు పట్టణ అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పని చేస్తూ పార్టీ విస్తరణకు విశేష కృషి చేశారు. వీటితో పాటు నెహ్రూ యువ కేంద్ర (చీఖూ) మంచిర్యాల జిల్లా అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. కృతజ్ఞతలు తెలిపిన శివకృష్ణతనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధిష్ఠానానికి, జిల్లా సీనియర్ నాయకులకు శివకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో జిల్లాలో యువమోర్చాను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. శివకృష్ణ నియామకం పట్ల జిల్లాలోని బీజేపీ, బీజేవైఎం శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## సీతారామ కాలువ పక్కన అక్రమ మట్టి తవ్వకాలు!

- ములకలపల్లి మండలంలో జోరుగా మట్టి మాఫియా
- పట్టించుకోని అధికారులు



**ములకలపల్లి, జూలై 20 (నినాదం)**
ములకలపల్లి మండల పరిధిలోని రామాంజనేయపురం గ్రామాంతర్భాగంలో సీతారామ ప్రాజెక్టు కాలువను ఆనుకుని ఉన్న ప్రాంతంలో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములు, కాలువ గట్ల సమీపంలో భారీ యంత్రాలతో మట్టిని తోడేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడ జేసీబీలతో పెద్ద ఎత్తున గోతులు తవ్వి, టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్యం టిప్పర్ల రాకపోకలతో రహదారులు కూడా ధ్వంసమవుతున్నాయని, తీవ్ర దుమ్ము ధూళితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతారామ ప్రాజెక్టు కాలువ సమీపంలోనే ఇలా భారీ స్థాయిలో తవ్వకాలు జరపడం వల్ల కాలువ గట్లకు ప్రమాదం పొంచి ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇంత జరుగుతున్నా మైనింగ్, రెవెన్యూ మరియు సాగునీటి శాఖ అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను తక్షణమే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి పీవీ నరసింహారావు ఎక్సలెన్సీ అవార్డు



**పాలేరు జులై 20( నినాదం)**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి పీవీ నరసింహారావు ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈ అవార్డును దివ్యమూర్తి యొక్క ప్రతిభను చూసి కళానిలయం కల్చరల్ మరియు సోషల్ ఆర్గనైజేషన్ వారు అందజేశారు. ఈ అవార్డును దివ్యమూర్తి హైదరాబాదులో అబిడ్స్‌ని బొగ్గులకుంట లో గల తెలంగాణ సారస్వత పరిషత్తులో డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో రిటైర్డ్ డీఈవో నన్నపరాజు రామేశ్వరరాజు చేతుల మీదుగా అందుకున్నారు. తదనంతరం ప్రముఖులు గుగ్గిళ్ల దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం మరియు సన్మానం జరగడం సంతోషంగా ఉందని ఇప్పటివరకు తనకు 78 అవార్డులు వచ్చాయని, 142 వేదికల మీద సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అద్దూరి నరసింహమూర్తి, సంస్థ అధ్యక్షులు పుష్పలత, సంస్థ సెక్రెటరీ సురేందర్, దుర్గాభవాని, చందు ఆంజనేయులు, రఫీ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# కాసుల వేటలో కార్యదర్శులు..

## అంత శంకర్ దాదా ఎంబిబిఎస్ అండదండలతోనే..

**ఇల్లందు, జులై 20,( నినాదం):**
గ్రామ పంచాయతీల్లో ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న ప్పటికీ, ఆ నిధుల వినియోగంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామాభివృద్ధి వేగవంతం కావాల్సిన చోట కొందరు అధికారుల పనితీరు, వ్యవహారశైలి పై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. గ్రామపరిపాలన చూడాల్సిన కొందరు కార్యదర్శులు అభివృద్ధి (పెట్టుబడిదారీ కాంట్రాక్టర్లుగా) పనుల అమలులో ప్రత్యక్షంగా, పరోక్షంగా జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో గ్రామాల్లో పారదర్శకత లోపిస్తుందంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులపై కొందరి గుత్తాధిపత్యం ప్రదర్శిస్తున్నారు.

**కార్యదర్శులు ప్రత్యక్ష, పరోక్ష కాంట్రాక్టర్లుగా అవతారం..?**
గ్రామ పరిపాలన చూసుకోవలసిన పంచాయతీ కార్యదర్శులు కొందరు ప్రత్యక్ష పరోక్ష కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తినట్లు ఆయా గ్రామాల ప్రజలే గుసగుసలాడుతున్నారు. బినామీ పేర్లతో కాంట్రాక్టర్లను నియమించి పెట్టుబడి వ్యవస్థ అంతా కార్యదర్శులు చూసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైపులైన్లు, భవనాల మరమ్మతులు, ఇతర నిర్మాణ పనులు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయనే చర్చ సాగుతోంది. అధికారికంగా పనులు ఇతరుల పేర్లతో జరుగుతున్నప్పటికీ, తెరవెనుక వ్యవహారాలన్నీ ఒకే వర్గం ఆధీనంలో నడుస్తున్నా యనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో గ్రామస్థు లకు టెండర్ల ప్రక్రియ, పనుల ఎంపిక, అమలు వంటి అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాలన చేయాల్సిన కార్యదర్శులు కాసుల వేట మొదలెట్టడంతో గ్రామాల్లో పాలన కుంటుపడుతుందని గ్రామస్తులు ఆగ్రహం అసహనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బిల్లుల నుంచి చెల్లింపుల వరకు ఒకే వ్యవస్థ.?**
పనులు పూర్తయ్యాక బిల్లుల ఆమోదం, కొలతల నమోదు, చెల్లింపుల ప్రక్రియలోనూ పారదర్శకత లోపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులు చేసిన వారికంటే మధ్యవర్తులకే అధిక ప్రాధాన్యం లభిస్తోందని, కమిషన్ల వ్యవస్థ వల్ల ప్రభుత్వ నిధుల వినియోగం ప్రశ్నార్థకంగా మారుతోందని అంటున్నారు. నాణ్యత కంటే ఆర్థిక ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.




**ట్రాక్టర్ల నిర్వహణ వ్యయాలపై అనుమానాలు**
పంచాయ తీలకు చెందిన ట్రాక్టర్లు, నీటి ట్యాంకర్లు, ఇతర వాహనాల నిర్వహణలో కూడా వ్యయా లపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. డీజిల్ విని యోగం, మరమ్మతుల ఖర్చులు, నిర్వహణ బిల్లులు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయా అనే అంశంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఖర్చులన్నింటినీ సాంకేతికంగా పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**సమయానికి రారు ప్రజలకు పని చేయరు**
కాసులపై కన్నేసిన కార్యదర్శులు సమయపాలన సైతం మరిచి గ్రామపంచాయతీ కార్యాలయానికి వారికి నచ్చిన సమయాల్లో వచ్చి వెళ్లిపోతున్నారని ఆయా పంచాయతీల కార్యదర్శిలో పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉండాల్సిన కార్యద ర్శులు నచ్చిన సమయంలో వచ్చి మెరుపు తీగల మెరిసి మాయమవుతున్నారని ఇదేంటి అని ప్రశ్నిస్తే ఎంపీ ఓ ఎంపీ డీవో కార్యాల యంలో పనులు ఉన్నాయంటూ, వీడియో కాన్ఫరెన్స్, సెట్ కాన్ఫరెన్స్, డిపిఓ కలెక్టర్ల సమావేశాలు ఉన్నాయంటూ సమాధానం ఇస్తున్నారు. అసలు పంచాయతీ కార్యాలయంలో ఉండాల్సిన వీరంతా పట్టణంలో ఉన్న కార్యాలయంలో ఎందుకు పరిమితం అవుతున్నారు ఒకవేళ అక్కడ లేకుంటే మరి ఇంకెక్కడికి వెళుతున్నారు అనేది ప్రజలకు సైతం అర్థం కాని ప్రశ్న ఇది సంబంధిత అధికారులు తేల్చాల్సి ఉంటుంది. ఉదయం ఎన్ని గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకోవాలి ఎప్పటి వరకు ఉండాలి మిగిలిన సమయంలో ఏం పనులు చేయాలనేది సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలాన్ని ఉదయం11, 12 గంటలు దాటిన తర్వాతే గ్రామాలలో దర్శనమిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాకాల సీజన్ ప్రారంభం కావడంతో గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేస్తుందని ఉదయాన్నే పారిశుద్ధ్య పనులకు పురమాయించాల్సిన పంచాయతీ కార్యదర్శులు సమయానికి రాకపోవడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. కార్యదర్శులు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో జనన, మరణ ధ్రువపత్రాలు, పన్నుల వసూళ్లు, ప్రభుత్వ ధృవీకరణలు, ఇతర సేవలు ఆలస్యమవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనుల నాణ్యత, ఆర్థిక లావాదేవీలు, అధికారుల విధి నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ లేకపోవడంతో బాధ్యతారాహిత్యం పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఫిర్యాదులు వచ్చినా సమగ్ర విచారణలు జరగడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శుల పనితీరు పైన జిల్లా పంచాయతీ అధికారి జిల్లా కలెక్టర్లకు స్వయంగా ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నామని ఆయా పంచాయతీల ప్రజలు వెల్లడిస్తున్నారు.

**నిధుల వినియోగంపై పారదర్శకత కరువు**
ప్రజల పన్నుల రూపంలో వచ్చిన నిధులు గ్రామాభివృద్ధికి సద్వినియోగం కావాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. అభివృద్ధి పనుల వివరాలను బహిరంగంగా ప్రకటించడం, టెండర్ల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం, వ్యయ వివరాలను గ్రామ సభల్లో వెల్లడించడం ద్వారా మాత్రమే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపులు, వాహనాల నిర్వహణ ఖర్చులు, నిబంధనల అమలు, అధికారుల విధి నిర్వహణ తదితర అంశాలపై జిల్లా స్థాయిలో ప్రత్యేక విచారణ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవాలు ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరా వృతం కాకుండా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థ ను అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

> పంచాయతీ కార్యదర్శులు ఇంత ధైర్యంగా ప్రత్యక్షంగా పరోక్షంగా కాంట్రాక్టర్లు అవతారం ఎత్తటం సమయపాలన పాటించకపోవడం నచ్చినట్టుగా విధి నిర్వహణ చేయటం స్థానికంగా ఉండకపోవటం ప్రజలారోపిస్తున్న అంశాలన్నింటి కీ ఇంత ధైర్యంగా కార్యదర్శులు ఉన్నారంటే దీనికి ఒకే ఒక కారణం శంకర్ దాదా ఎంబీబీఎస్ అండదండలతో నేను అంటూ మండలం మొత్తం చర్చించుకుంటున్నారు. ఈ శంకర్ దాదా ఎంబీబీఎస్ కి కార్యదర్శిలకు మధ్య ఉన్న నెలవారి పారితోషక ఒప్పందాలే మూల కారణం అంటున్నారు. ఆయన అండదండలు
>
> **అంతా శంకర్ దాదా ఎంబీబీఎస్ అండతోనే....**
>
> ఉన్న అన్ని రోజులు ఏ సమయానికి వచ్చినా ఎక్కడ ఉన్న పంచాయతీ కేటాయించి అభివృద్ధి పనుల కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తిన ఎలాంటి ఇబ్బందులు ఉండవని ధీమా. ఇదే శంకర్ దాదా ఎంబిబిఎస్ స్టైల్ గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీల్లో ఇదే తంతు కొనసాగుతున్నట్లు స్వయంగా కొందరు కార్యదర్శులు సర్పంచులు ప్రజలు చర్చించుకుం టున్నారు. ఈ దాదాని కట్టడి చేస్తే కార్యదర్శులు గాడిలో పడతారని తెలుస్తుంది దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

> పరిపాలన పక్కన పెట్టి పనులపై గురి
> అభివృద్ధి పనులపై కొందరి గుత్తాధిపత్యం.
> బిల్లుల నుంచి చెల్లింపుల వరకు ఒకే వ్యవస్థ..?
> ట్రాక్టర్ల నిర్వహణ వ్యయాలపై అనుమానాలు
> సమయానికి రారు ప్రజలకు పని చేయరు

## ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి ఒక్కరు బాధ్యతగా పూర్తి చేయాలి




**చేవెళ్ల జులై 21 (నినాదం):**
ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడంతో పాటు, వివరాల సవరణకు ఇది కీలకమైన అవకాశం అని మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం, చేవెళ్ల మండల పరిధిలోని స్వగ్రామం కౌకుంట్లలో ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియలో భాగంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తన ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి బీఎల్‌వోకు అందజేశారు. అలాగే రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కూడా తన ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి బీఎల్‌వోకు అందజేశారు.



**ఎస్ఐఆర్ పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**
**ములకలపల్లి :** ములకలపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్ అశ్వారావుపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తుమ్మ రాంబాబు ములకలపల్లి మండల కోఆర్డినేటర్ సురభి రాజేష్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ అమలు తీరును అధికారులు, పార్టీ నాయకులతో కలిసి సమీక్షించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అనంతరం ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఏ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరికి తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించేందుకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు యండి జహీరుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు. పేటేటి నర్సింహారావు పాలకుర్తి రత్న భూషణం కొప్పుల రాంబాబు శనగపాటి రవి మడకం రవి కాంగ్రెస్ పార్టీ నాయకులులి, బీఎల్ఏలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు మందుల రాధా కృష్ణ

**సంగారెడ్డి బ్యూరో, జులై 20 (నినాదం):**
బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాధా కృష్ణ సోమవారం డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రాధ కృష్ణ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో రాష్ట్రం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్ , జార్జ్ , కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్ ,తోపాజి హరీష్, నగేష్ , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## వీవో భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**దుగ్గొండి , జూలై 20(నినాదం):**
దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన వీవో (ూ) భవనానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సహా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు..



**భూసమస్యల శాశ్వత పరిష్కారానికి విజ్ఞప్తి!**

**దమ్మపేట, జూలై 20(నినాదం):**
దమ్మపేట మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన గ్రూప్-1 ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళిని స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు, ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి, ఘనంగా స్వాగతం పలుకుతూ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండల పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా నూతన తహశీల్దార్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఇది పూర్తిగా ఆదివాసీ ప్రాంతం కావడం వల్ల, కార్యాలయానికి వచ్చే ప్రతి పేద దరఖాస్తుదారుడి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించి న్యాయం చేయాలని సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు అవసరమైన వివిధ ధ్రువీకరణ పత్రాల (సర్టిఫికెట్స్) జారీలో ఎలాంటి జాప్యం లేకుండా, సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ అందుబాటులో ఉంటూ, తన అమూల్యమైన సేవలతో దమ్మపేట మండల ప్రజల, రైతుల మన్ననలు పొంది మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, పట్వారిగూడెం సర్పంచ్ కూరం అర్జునరావు, మల్కారం వైస్ సర్పంచ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సోయం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్ బియ్యం పట్టివేత

ధర్మారం జూలై 20 (నినాదం)
మండలంలోని కొత్తూరు గ్రామంలో బియ్యం లోడుతో వెళుతున్న ఆటోను సివిల్ సప్లై అధికారి వెంకటరాజు అనుమానంతో తనిఖీ చేయగా అందులో 9 బస్తాల అనగా మూడు క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించి వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా ఆటోడ్రైవర్ చింతల రాజు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

మంగళవారం । తెలంగాణ
21 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# జర్నలిస్టుల ధర్నా, రాస్తారోకోతో అట్టుడికిన టై రోడ్

- దాడి చేసిన వారిపై 307 కేసు నమోదు చేయాలి
- జిల్లా జర్నలిస్టుల డిమాండ్
- జర్నలిస్టులకు అఖిలపక్ష నాయకుల మద్దతు



**మక్తల్, జులై 20, (నినాదం):** జర్నలిస్టులపై దాడికి నిరసనగా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ టై రోడ్డులో ధర్నా రాస్తారోకోతో అట్టుడికి పోయింది. కిలోమీటర్ల మేర వాహనాలు కిక్కిరిసి నిలిచిపోయాయి. కృష్ణా మండలం వాసునగర్ లో ఈనెల 18వ తారీఖున నమస్తే తెలంగాణ తెలంగాణ రిపోర్టర్ రాము, కెమెరామెన్ తాహెర్ పై దాడి చేసిన వారిపై 307 సెక్షన్ పెట్టాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. జిల్లా జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం టైరోడ్ దగ్గర ధర్నా నిర్వహించారు. జర్నలిస్టులకు మద్దతుగా అఖిలపక్ష నాయకులు మద్దతు తెలిపారు. జిల్లా నాయకులు ఆనంద్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేయడం సరైంది కాదని, నిందితులను తక్షణమే అరెస్టు చేసి 307 సెక్షన్ నమోదు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు న్యాయం చేయకపోతే జిల్లా వ్యాప్త ధర్నాలకు పిలుపునిస్తామని, పోలీసుల తీరుపై మండిపడుతూ హెచ్చరించారు. ఇట్టి ధర్నాలో మక్తల్ మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వయంగా పాల్గొని మాట్లాడుతూ కర్ణాటక గుండాలను తెప్పించి దాడి చేస్తారా అని ఇసుక మాఫియాపై మండిపడ్డారు. అట్టి గుండాలకు గౌరవాన్ని ఇస్తున్న కృష్ణ ఎస్సై నవీద్ పై మండిపడ్డారు. ఎవరి పనులు వారు చేసుకుంటే మంచిదని, తమ హయాంలో వ్యాపారాలు చేసుకునే వాళ్ళు చేసుకునే విధంగా చేసుకున్నారే గాని ఇలా ఎవరిపై దాడులు చేయలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. జర్నలిస్టులు అంటే అంత అలుసా, జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని మాఫియాను హెచ్చరించారు. కర్ణాటక రౌడీలు తెలంగాణలో పెత్తనం చాలా ఇస్తున్నారని పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైందని అన్నారు. 307 సెక్షన్ పెడితేనే ధర్నా విరమిస్తామని, అప్పటి వరకు ఈ ధర్నా కొనసాగుతుందని పోలీసులకు సూచించారు. స్పందించిన సిఐ రామ్ లాల్ అట్టి వ్యక్తులపై 307 కింద కేసు నమోదు చేస్తామని చెప్పడంతో శాంతించి ధర్నాను విరమించారు. అఖిలపక్ష నాయకులు ముక్తకంఠంతో స్పందించి జర్నలిస్టులకు అండగా ఉంటామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు శివశంకర్,నవీన్ కుమార్, నారాయణ, బిఆర్ఎస్ నాయకులు నరసింహులు గౌడ్, బిజెపి కృష్ణ మండల అధ్యక్షులు నల్లే నరసప్ప, బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ సిద్ధప్ప, శివరాజ్ పాటిల్, సిపిఎం నాయకులు భరత్ కుమార్, పుంజనూరు ఆంజనేయులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## చెరుకు రైతుల కోసం మరో పోరాటానికి బీజేపీ సిద్ధం

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శ
- త్వరలో భారీ రాస్తారోకో -బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి

**మల్లాపూర్, జూలై 20 (నినాదం):** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు యాదగిరి బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెరుకు రైతులను మభ్యపెడుతుందని, చిత్తశుద్ధి ఉంటే చెరుకు ఫ్యాక్టరీ ని తెరిపించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం చక్కెర కర్మాగారం తెరిపించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో చక్కెర కర్మాగారం తెరిపించే అంత లేకపోతే కేంద్రానికి లేఖ రాయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తెరిపిస్తారని తెలిపారు. బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం చెరుకు రైతుల సమస్యల పరిష్కారం కోసం మల్లాపూర్ నుంచి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర చేపట్టామని గుర్తు చేశారు. ఆ పాదయాత్ర ముగిసి ఏడాది గడిచినా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ సమక్షంలో పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు నరేందర్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ కో-కన్వీనర్ గుంటుక సదాశివ, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, మారంపల్లి తిరుపతి, వేల్పుల రాజు వివిధ బీజేపీ మోర్చా అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు స్వాధీనం చేసుకున్న వాహనాల బహిరంగ వేలం: ఎక్సైజ్ సీఐ

**నర్సంపేట, జూలై 20 (నినాదం):** వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల బహిరంగ వేలాన్ని మంగళవారం నర్సంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఆర్. నరేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో ఈ బహిరంగ వేలం ఉదయం నిర్వహించబడుతుందని వేలంలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో ఉదయం 9 గంటలకు నర్సంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు హాజరుకావాలని సూచించారు. వేలం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని, ఆసక్తి గల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎక్సైజ్ సీఐ ఆర్. నరేష్ రెడ్డి కోరారు.

# ఘనంగా జిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్

**విజేతలకు బహుమతులు అందజేసిన చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్...**



**చేవెళ్ల,జూలై 20 (నినాదం):** చేవెళ్ల మండల కేంద్రంలోని తంగడపల్లి గ్రామంలో జిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్ గొల్లగూడెం సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు చేవెళ్ల పోలీస్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మొత్తం ఐదు జట్లు హోరాహోరీగా తలపడిన ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన షౌకత్ టీం సభ్యులకు రూ. 15,000 నగదు బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన నరేందర్ టీం సభ్యులకు రూ. 10,000 ద్వితీయ బహుమతిని సీఐ భూపాల్ శ్రీధర్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూలి.. యువత క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు, ముఖ్యంగా డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వంటి మహమ్మారికి దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా సేఫ్టీ ప్రికాషన్స్ (రక్షణ చర్యలు) పాటించాలని సీఐ సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం. పరిమిత వేగంతో వాహనాలను నడపడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు గొల్లగూడెం సుధీర్ రెడ్డి, స్థానిక గ్రామ సర్పంచ్ పామేన రాములు, ఉపసర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు, నాయకులు, క్రీడాకారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు మిషన్లకు మహిళల నుంచి విశేష స్పందన

**లక్ష్మీదేవిపల్లి, జూలై 20 (నినాదం):** మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటునందించే లక్ష్యంతో ఏఎండిఆర్ ఫౌండేషన్ ఫర్ సోషల్ చేంజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తొలుత 200 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించాలని నిర్ణయించగా, అనూహ్యంగా సుమారు 500 మంది మహిళలు పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఏఎండీ ఆదిల్ మాట్లాడుతూ, నమోదు చేసుకున్న మహిళలందరికీ 45 రోజుల పాటు పూర్తిగా ఉచితంగా కుట్టు శిక్షణ అందజేస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రతిభ, ఆసక్తి, అర్హత ఆధారంగా 200 మంది మహిళలను ఎంపిక చేసి వారికి ఉచిత కుట్టు మిషన్లు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగడమే ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షీ టీమ్ ఎస్ఐ రమాదేవి, లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ అఖిలా, ప్రశాంత్‌నగర్ సర్పంచ్ లైలా హాజరై మహిళలను ప్రోత్సహించారు. మహిళల సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎంకెఏ టీం సభ్యులు గౌతమ్, బాబి తేజా, నందు, వరుణ్, జీవన్తో పాటు ఫౌండేషన్ సభ్యుడు అభిలాష్ కీలక పాత్ర పోషించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఫౌండేషన్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా మహిళల సాధికారత, స్వయం ఉపాధి, సామాజిక అభివృద్ధి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



## భిక్షపతిని పరామర్శించిన ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట, జూలై 20 (నినాదం):** నర్సంపేట పట్టణానికి చెందిన సట్ల భిక్షపతి కిడ్నీ వైఫల్యంతో తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా భిక్షపతి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న రాణా కిడ్నీ మార్పిడి చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిపుణులైన వైద్యులతో మాట్లాడి అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలని భిక్షపతి కుటుంబ సభ్యులకు సూచిస్తూ, పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, జూలూరి మనీష్, అచ్చ దయాకర్, కొంకిస విఘ్నేష్, నూనె రంజిత్, బానోత్ రాజేందర్, చిలువేరు అన్వేష్, గోస్కుల సందీప్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపారులు, రైతులకు పరిశుభ్రమైన
# వాతావరణమే లక్ష్యం

- మార్కెట్ యార్డ్ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి
- పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించిన ఏఎంసీ చైర్మన్




**లక్ష్మీదేవిపల్లి జూలై 20 (నినాదం)** రైతులు, వ్యాపారులు నిత్యం రాకపోకలు సాగించే మార్కెట్ యార్డును, మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించారు. చిన్న చినుకు పడిన ఎగువ నుండి వచ్చే వరద నీటి ప్రవాహంతో మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతమంత చిన్నపాటి పిల్ల కాలువలా మారి వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడటమే కాక, మార్కెట్ యార్డులోని దుకాణాలకు వెళ్లేందుకు దారి కూడా లేకుండా పోతుంది. ఈ నేపథ్యంలో చైర్మన్ లాల్ సింగ్ నాయక్ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించడంతో పాటు డ్రైనేజీల శుభ్రపరచడం, పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త సేకరణ వంటి పనులను వేగవంతం చేయాలని సంజయ్ నగర్ సర్పంచ్ తాటి బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. కాగా సోమవారం మార్కెట్ యార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమలు, ఈగలు పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని మార్కెట్ యార్డ్ సిబ్బందిని ఆదేశించారు. రైతులు తమ పంటలను విక్రయించేందుకు వచ్చే సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం తమ ప్రధాన బాధ్యత అని చైర్మన్ పేర్కొన్నారు. మార్కెట్ యార్డు పరిశుభ్రంగా ఉంటే రైతులతో పాటు వ్యాపారుల కు కూడా అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. పరిశుభ్రమైన మార్కెట్ యార్డు ద్వారా మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏఎంసీ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి, ఏఎంసీ సిబ్బంది, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.




## గ్రీన్ హిల్స్ కాలనీ సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



**ఎల్బీనగర్, జూలై 20,(నినాదం):** నియోజకవర్గ ప్రజలందరూ బాబా ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి కోరుకున్నట్లు తెలిపారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలోనీ శ్రీ సాయిబాబా ఆలయాన్ని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు స్థానిక కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి సాయిబాబా స్వామి వారికి ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, ముప్పిడి లింగస్వామి గౌడ్, తలాటి రమేష్ నేత, రామకృష్ణ గౌడ్,సుదర్శన్, రమేష్ గౌడ్, కాలిని వాసులు కృష్ణారావు, నాగేష్ నేత,రఘువీర్, ఎల్లారెడ్డి, వీరారెడ్డి, పురుషోత్తం, యాదయ్య, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ

**దుగ్గొండి, జూలై 20(నినాదం):** దుగ్గొండి మండలం గుడ్డేలుగులపల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
## వెంటనే రాజీనామా చేయాలి

- జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువతపై లాఠీచార్జ్ తీవ్రంగా ఖండిస్తున్నాం
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**వైరా, జూలై 20,( నినాదం):** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సిపిఎం వైరా డివిజన్ కమిటీ సమావేశం సోమవారం వైరా బోడేపూడి భవన్‌లో జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రభుత్వ పరీక్షల్లో జరుగుతున్న అవినీతి, ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామకాల్లో అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాలు నిర్వహించిన నిరసనపై కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆదేశాలతో ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న నిరసనకారులను అడ్డుకుని బలప్రయోగానికి పాల్పడటం ప్రజాస్వామ్య హక్కులపై దాడేనని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పరీక్షల్లో జరుగుతున్న అవినీతి, ప్రశ్నాపత్రాల లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువతపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని, విద్యా వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, డివిజన్ నాయకులు మచ్చా మణి, దోంతబోయిన నాగేశ్వరావు, బాణాల శ్రీనివాసరావు, కే. నరేంద్ర, చెర్కుమల్లి కుటుంబరావు, తోట నాగేశ్వరరావు, కొండబోయిన ఉమావతి, తాత పద్మ, ఏర్పుల రాములు, వజ్జా రామారావు, బోయినపల్లి శ్రీనివాసరావు, తూము సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి..

**పాలేరు జూలై 20( నినాదం)** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంగాపురం తండా శివారులో ఉన్నటువంటి రేగుల గడ్డ తండ గ్రామము పరిధిలో ధీరావతు పుష్పావతి సోమవారం పోలీస్ స్టేషన్ లో పోలీస్ లను వేడుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... తమ పొలం పక్కన ఉన్నటువంటి రైతు దాదాపుగా రెండు కుంటల భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారని సంగతి తెలిసిందే. గత దశాబ్ద కాలంగా జరుగుతున్న గొడవ కు ఇరువురి అంగీకారంతో డిజిటల్ సర్వే చేయగా పక్క రైతు పొలంలో దాదాపు రెండు కుంట్ల వరకు భూమి ఎక్కువ ఉన్నది. అదేవిధంగా మా పొలములో అనగా ధీరావతు పుష్పావతి అయిన నేను బాధితురాలుగా పూర్తి ఆధారాలతో జులై 8వ తారీఖున నేను కొండపల్లి ఎస్సై కు ఫిర్యాదు చేయడం జరిగినది. అప్పటి ఎస్ ఐ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మేము పిలిపించి మాట్లాడుతాము మర్యాదగా రాజీకి వస్తే ఓకే కాగితాల ప్రకారంగా ఉండాల్సిన పొలం అతనికి ఇచ్చి అదీకంగా ఉన్నటువంటి దాదాపు రెండు కుంటల భూమి మీకు ఇప్పిస్తాం అన్నారు. ఒకవేళ వారు ఒప్పుకోకపోతే ఎఫ్ ఐ ఆర్ చేసి కోర్టు కు పంపిస్తాం అన్నారు.. కానీ నేటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. మేము ఇట్టి విషయమై మీకు ముట్టినట్టు మాకు రషీద్ ఇమ్మనగా ఇవ్వలేదు, స్క్ర ద్వారా మీకు సమాచారం ఇస్తాము అనగానే మేము ఇంటికి వచ్చేసాము అన్నారు.

హైదరాబాద్ లో గల డీజీపీ కార్యాలయం నుండి మాకు ఫోన్ చేసి మా ఫిర్యాదు వివరాలు అడిగారు మాకు న్యాయం జరిగిందా అని అడిగారు మరియు పోలీస్ స్టేషన్లో మీతో ఎలా ప్రవర్తించారు అని అడిగారు మేము అన్నిటికి సమాధానం చెప్పాము. మీ సమస్య పరిష్కారం కాకపోవటానికి కారణం కూడా అడిగారు కాకపోతే మేము అప్పటి ఎస్సై ట్రాన్స్ఫర్ అయ్యారు కొత్త ఎస్ఐ వచ్చారన్నారు. మీరు ఒకసారి వెళ్ళండి ఏమి జరిగిందో మాకు చెప్పండి అన్నారు అదే విధంగా మేము నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ కి సందర్శించి మా ఫిర్యాదు పై ఏం యాక్షన్ తీసుకున్నారూ అని అడగగా...సావు కబురు చల్లగా చెప్పినట్టు మీ కంప్లైంట్ క్లోజ్ చేసాము అని చెప్పి అక్కడ ఉన్నటువంటి రిసెప్షన్ లిస్టులు ఇద్దరూ మాట్లాడటం జరిగింది, మేము ఫిర్యాదు చేశాము మాకు తెలియకుండా మా కంప్లైంట్ ని ఎట్లా క్లోజ్ చేశారు అని అడగగా వారి నుండి సమాధానం లేదు, లేకపోక ఎదురు దాడి చేసి భయపెట్టడం ఫ్రెండ్లీ పోలీస్ ఎక్కడ అని అయోమయంలో మేము సందిగ్ధంలో పడ్డామున్నారు.

చివరగా ఎస్ఐకు ఫోన్ చేసి అడగక ఎస్ఐ సానుకూలంగా విన్నారు. వారికి క్లియర్ గా చెప్పడం జరిగింది. పొలములో దాదాపు రెండు కుంటల భూమి ఎక్కువ ఉన్నట్లు డిజిటల్ సర్వే ఆధారాలు మరియు పూర్తి ఆధారాలు కూడా సమర్పించి ఉన్నాం సార్ అని చెప్పాము ఎక్కువ ఉన్న భూమిని మాభూమి మాకు ఇప్పించ మని కోరగా సార్ అవసరమైతే కేస్ ను రీ ఓపెన్ చేస్తాను అని చెప్పడం జరిగింది, కేవలం ఎస్సై స్పందన ఆధారంగా దాదాపు ఇంకొక వారం రోజులు ఓపికతో ఉంటాము, ఒకవేళ మా సమస్య పరిష్కారం కానీ ఎడల తర్వాత మేము తీసుకునే చర్యలు రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరుగుతుందని ఇందు మూలంగా తెలియజేస్తున్నాం. ఈరోజు మాకు కొద్దిగా ఉపశమనం కేవలం ఇప్పుడు ఉన్నటువంటి ఎస్ఐ ద్వారానే కలిగినది కానీ అక్కడున్న సిబ్బంది దురుసుతనము మరియు వారి ప్రవర్తనపై మేము చాలా మనోవేదనకు మరియు తీవ్ర మనస్థాపానికి గురి అయ్యామని ఈ విధంగా అందరికీ తెలియజేస్తు న్నాము, భవిష్యత్తులో మాలాగా ఎవరు ఇబ్బంది పడకుండా ఉండాలని అందుకు పోలీసు శాఖ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. స్నేహపూర్వక పోలీస్ కు నిదర్శనముగా కేవలం ఎస్సై ఒక్కరే కాదు కింది స్థాయి సిబ్బందిలలో పూర్తి పరివర్తన రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మేము సీనియర్ సిటిజనుగా భావిస్తున్నాము.



మంగళవారం । తెలంగాణ
21 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా ఆబోతు రాజు యాదవ్

**దుగ్గొండి(నర్సంపేట), జూలై 20 (నినాదం):**
నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆబోతు రాజు యాదవ్‌ను తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు గొర్ల యశ్వంత్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ నాయకుడు బాబురావు యాదవ్, యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యురాలు పోచపోయిన ఈశ్వరమ్మ యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు కరాటే కళ్యాణి యాదవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య యాదవ్, జనగాం జిల్లా అధ్యక్షుడు బనుక సిద్దిరాజు యాదవ్, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగల చెన్నమల్లు యాదవ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వేణు యాదవ్‌తో పాటు రాష్ట్ర ముఖ్య నాయకులు, 33 జిల్లాల అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సమాజ ఐక్యత, యువత సంఘటితం, సమాజ హక్కుల పరిరక్షణ, యువత అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. గిరబోయిన రాజయ్య యాదవ్, బనుక సిద్దిరాజు యాదవ్ నాయకత్వం తనకు స్ఫూర్తినిచ్చిందని, వారి మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా యువతను సంఘటితం చేసి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా నాయకులు ఆబోతు రాజు యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు.



## కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయాలి

**బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**భీమదేవరపల్లి జూలై 20 (నినాదం):**
దేవాదుల ధర్మసాగర్ నార్త్ కెనాల్ ద్వారా రైతులకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భీమదేవరపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముల్కనూర్ కెనాల్ వద్ద రైతులతో కలిసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ మాట్లాడుతూ, ధర్మసాగర్ రిజర్వాయర్‌లో తగినంత నీటి మట్టం ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతులకు సాగునీరు విడుదల చేయడం లేదని విమర్శించారు. జూన్ మొదటి వారంలోనే ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లోని చెరువులను నింపాల్సి ఉండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రెండు రోజుల్లోగా ధర్మసాగర్ నార్త్ కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయకపోతే రైతులతో కలిసి భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగ రవీందర్, పార్టీ దళిత నాయకుడు కండె సుధాకర్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## రెండవ రోజు భక్తిశ్రద్ధలతో మండపాన్ని సందర్శించిన భక్తులు

**గణపతి పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు**

**కల్వకుర్తి జులై 20 (నినాదం)**
కల్వకుర్తి పట్టణంలో 91వ విశేష శాంతి మహాయాగ మహోత్సవం రెండవ రోజు గణపతి పూజ వైభవంగా నిర్వహించినట్లు శ్రీకృష్ణ పీఠాధిపతి పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ తెలిపారు. పట్టణంలోని మహబూబ్‌నగర్ రహదారి సమీపంలో, మున్సిపల్ కార్యాలయం పక్కనున్న బీఎస్ఎన్ఎల్ గ్రౌండ్‌లో ఈ మహా యాగం భక్తిశ్రద్ధల మధ్య గణపతి పూజ వైభవంగా నిర్వహించారు. పూజలో భక్తి శ్రద్ధలతో పూజించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణ కాలచక్రం, విష్ణు పంచాయతనం, ఆయుధ చండి, అతిరుద్ర మహాయాగం, శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం, చతుర్వేద పారాయణం, మహాగణపతి, మహాసౌర, సుదర్శన, లక్ష్మీనారాయణ సహిత పలు వైదిక మహాక్రతువులు రెండవ రోజు గణపతి పూజ నిర్వహించనున్నట్లు స్వామీజీ వెల్లడించారు. ఈ మహాయాగం ద్వారా ప్రపంచ శాంతి, ప్రజల సుఖసంతోషాలు, పాపక్షయం, రోగ నివారణ, మానసిక ప్రశాంతత, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండడం, సమాజంలో సిరిసంపదలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని ప్రత్యేక సంకల్పంతో యాగం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. యాగ మహోత్సవానికి సంబంధించిన పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై యాగంలో పాల్గొని దైవానుగ్రహం, యాగఫలాన్ని పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, రైస్ మిల్లు అసోసియేషన్ నియోజక వర్గ అధ్యక్షుడు బిచ్చని బాలకృష్ణ, పాపి శెట్టి శ్రీనివాసులు, పోలా మనోహర్, గోవిందు కృష్ణయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## టిపియూఎస్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**తొర్రూరు, జులై 20 (నినాదం):**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మూడు అంచల ఉద్యమ కార్యచరణ భాగంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఆగస్టు 1వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలైన పిఆర్సి ని 51శాతంతో ప్రకటించాలని, పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, సిపిఎస్ ని రద్దుచేసి ఓపీఎస్ ను అమలు, 2003 డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయునులకు టైం స్కేల్ వర్తింపజేయాలని, ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు అందజేయాలని అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 2008 డీఎస్సీ ద్వారా కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకమైన ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎనగాండ్ల నాగిరెడ్డి, జివిలికపల్లి నరహరి, జిల్లా కార్యదర్శి పులిగుజ్జ యాకయ్య, తొర్రూర్ మండల బాధ్యులు మేరుగు రమేష్, ఆకోజు అరుణ్, నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి చెన్నోజు కళ్యాణ్, పెద్ద వంగర మండల ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, దంతాలపల్లి మండల గౌరవ అధ్యక్షులు తెమడ హరిబాబు, వనం నరసింహులు, కుశాని రవీందర్, న్యారం పరంధామ, చిలకని భాస్కర్, పెట్లోజు సోమేశ్వరాచారి మొదలగు ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వడ్ల కొనుగోలులో అవకతవకలపై

# ఆర్ఎల్డీ సమరశంఖం

- జూలై 27న పీఏసీఎస్ కార్యాలయం ఎదుట రైతులతో మహాధర్నా
- పోలీసు అనుమతి కోసం డీఎస్పీకి వినతిపత్రం
- రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం



**కొత్తగూడెం, జూలై 20(నినాదం)**
వడ్ల కొనుగోలులో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అవకతవకలు, రైతులకు జరిగిన అన్యాయంపై రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డీ) పార్టీ ఉద్యమబాట పట్టింది. బాధిత రైతులకు అండగా నిలుస్తూ ఈ నెల 27వ తేదీన కొత్తగూడెంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఆర్ ఎల్ డి పార్టీ జిల్లా కార్యదర్శి మూడ్ వీరన్న మరియు పార్టీ స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ పృధ్వి నాయక్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కొత్తగూడెం డీఎస్పీకి అనుమతి కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. జూలై 27న ఉదయం 11.25 గంటల నుంచి మధ్యాహ్నం 12.25 గంటల వరకు శాంతియుతంగా ధర్నా చేపట్టనున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ ధర్నాలో సుమారు 100 మంది రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, చట్టాలను గౌరవిస్తూ శాంతియుత వాతావరణంలోనే నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని, కార్యక్రమానికి అవసరమైన పోలీసు బందోబస్తు కల్పించి అనుమతి మంజూరు చేయాలని డీఎస్పీని కోరారు. వడ్ల కొనుగోలు వ్యవహారంలో రైతులకు జరిగిన అన్యాయంపై ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు కనిపించకపోవడంతో నిరసనకు దిగుతున్నట్లు ఆర్ఎల్డీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ధర్నా రైతు సమస్యల పరిష్కారానికి కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొత్తగూడెం డిఎస్పి కు వినతి పత్రం అందించిన రైతు లు రాంబాబు, బిజిపిఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ మరియు హరి సింగ్, కుమార్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# పిఆర్‌సిని అమలు చేయకపోతే ఉద్యమిస్తాం

**పిఆర్‌టియు టిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి**



**చేవెళ్ళ జులై 21( నినాదం):**
రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి, పెండింగ్ బిఏలు అమలు చేయకపోతే ఉద్యమం చేస్తామని పి ఆర్ టి యు ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి హెచ్చరించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటో తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు పెండింగ్ డీఏలను మంజూరు చేయకపోతే ఉద్యమ బాట తప్పదని జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి తెలిపారు హెల్త్ కార్డులను వెంటనే అమల్లోనికి తీసుకురావాలని అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పనిచేసే విధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి హైకోర్టు ఉత్తర్వుల మేరకు 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం దురదృష్టకరమన్నారు. అదేవిధంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ అమలు చేస్తామని చెప్పి దాదాపు మూడు సంవత్సరాలు అయిన అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యా యులలో అసహనం పెరిగిపోతున్నదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను కలుగజేయాలని కోరారు . గౌరవ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారి ప్రాతినిధ్యం మేరకు త్వరలో ఇన్ సర్వీస్ టెట్ నిర్వహించబోతున్నారు కావున ఉపాధ్యా యులు సంసిద్ధులు కావాలని కోరారు. రేష్నలైజేషన్ జీవో 25 ను సవరించి త్వరలో రేషనలైజేషన్ మరియు బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల శాఖ అధ్యక్షులు దయానందం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రాష్ట్ర బాధ్యులు అంజయ్య బలరాం జిల్లా బాధ్యులు వెంకటయ్య బుచ్చిబాబు మండల కార్యదర్శి శివకుమార్ కుమార్ కరుణాకర్ రెడ్డి వెంకటయ్యగారు వెంకటేశం బాలాజీ పి ఆర్ టి యు టి ఎస్ ప్రాథమిక సభ్యులు అందరూ పాల్గొన్నారు

# హుస్సేన్‌కు గ్లోబల్ ఎక్సలెన్స్ ఫోరం అవార్డు

**సామాజిక సేవలకు వరించిన జాతీయ పురస్కారం**




**తొర్రూరు, జులై 20 (నినాదం):**
మానవహక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న తొర్రూరు వాసి మంగళపల్లి హుస్సేన్ కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన చేపట్టిన విస్తృత కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎక్సలెన్స్ ఫోరం జాతీయ పురస్కారాన్ని ప్రధానం చేసింది. తాజాగా న్యూఢిల్లీలోని లీలా కన్వెన్షన్ హాల్ లో గ్లోబల్ ఎక్సలెన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధాన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఆయనకు ఫోరం బాధ్యులు జితేందర్ పురస్కారాన్ని ప్రధానం చేశారు. హుస్సేన్ ప్రస్తుతం హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. ఈయన గత కొంతకాలంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పౌర హక్కుల పరిరక్షణ, అబలలు, నిస్సహాయులకు అండగా వందల సంఖ్య లో కార్యక్రమాలు చేపట్టి మన్ననలు పొందారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలతో అధికార గణం కదిలి వచ్చి బాధితులకు న్యాయం చేసిన ఘటనలు అనేకం కనిపిస్తాయి. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన గ్లోబల్ ఎక్సలెన్స్ ఫోరం జాతీయస్థాయి పురస్కారాన్ని ప్రధానం చేసి గౌరవించింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను పెంచిందని, తాను చేస్తున్న కార్యక్రమాలకు జాతీయస్థాయి పురస్కారం దక్కడం ఆనందంగా ఉందన్నారు. సేవలను మరింత విస్తృతపరచడానికి, మరిన్ని సేవలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. జాతీయ పురస్కారం అందుకున్న హుస్సేన్ కు తొర్రూరు వాసులు అభినందనలు తెలిపారు.




## కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో 12 మంది పేకాటరాయిలు అరెస్ట్

**కీసర, జూలై 20, (నినాదం)**
మేడ్చల్ మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలో కీసర పోలీస్ స్టేషన్ పోలీసులు విశ్వనీయ సమాచారం మేరకు 19వ తేదీ ఆర్ జి కె డబల్ బెడ్ రూమ్ ఫేస్ నెంబర్ వన్, బ్లాక్ నెంబర్ వన్, ఐదవ అంతస్తు గది నెంబర్ 501 లో దాడి నిర్వహించారు. దీనిలో భాగంగా దాడిలో నగదు పందెం పెట్టి నిషేధిత జూదం ఆడుతున్న 12 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నమని తెలిపారు. విచారణలో ఎం. జి. బేగ్ జూదం నిర్వహిస్తున్నట్లు, ఎం. డి. అమీరుద్దీన్ అతనికి సహకరిస్తున్నట్లు గుర్తించమని తెలిపారు. నిందితుల వద్ద నుండి 16,900 నగదు, 19 పేకాట కట్టలు, 13 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని పోలీసులు తెలిపారు. అలాగే వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు.



# అలంపూర్ అభివృద్ధిపై సమీక్ష..

**కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే**

**గద్వాల ప్రతినిధి జూలై 20 (నినాదం)**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ విజయుడు మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి, విద్యుత్ సరఫరా, వైద్య--ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత కాలానుగుణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరారు. అలంపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వం మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజయుడు విజ్ఞప్తి చేశారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు, వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు.





## శ్రీ వారాహి అమ్మవారిని దర్శించుకున్న చిలుక మధుర ఉపేందర్ రెడ్డి

**ఎల్బీనగర్, జూలై 20,(నినాదం):**
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఆర్ కెపురం డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణా పురం కాలనీ లోని అత్యంత మహిమగల అమ్మవారు శ్రీ వారాహి, ప్రత్యంగిరా మాత నవరాత్రులలో భాగంగా అమ్మవారిని ఉపేందర్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మధుర ఉపేందర్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.



## ఆమనగల్లులో వర్షాల కోసం ఈనెల 23 న ప్రత్యేక పూజలు

**ఆమనగల్లు, జూలై 20(నినాదం):**
ఆమనగల్లు మున్సిపాలిటీలో వర్షాలు లేక రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ, ఆనవాయితీగా నిర్వహించే 'వరద పాశకం' కార్యక్రమాన్ని జూలై 23న చేపట్టాలని నిర్ణయించారు. పట్టణంలోని దేవాలయాలను సుందరీకరించి, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ పత్య నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మొక్కల వెంకటయ్య నాగిళ్ల జగన్, మల్యా నాయక్, కో ఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ గౌడ్ గ్రామ పెద్దలు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య, వస్పుల మానయ్య, గంగిశెట్టిమల్లయ్య, కాలే మల్లయ్య, దూసకంటి యాదయ్య, పులికంటి మైసయ్య, రాగ్యా, చంద్రయ్య, జంతుక శంకర్, రేవల్లి రాజు, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఉమామౌళీశ్వర ఆలయంలో అన్న ప్రసాద వితరణ

**అల్వాల్, జూలై 20 (నినాదం):**
అల్వాల్ జిహెచ్‌ఎంసి పరిధిలోని అతి పురాతన శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు

## 40వ వార్డు కౌన్సిలర్‌పై అనర్హత వేటు

**కలెక్టర్‌కు సుకుమార్ గౌడ్ ఫిర్యాదు.**

**కామారెడ్డి రూరల్ జూలై 20 ( నినాదం ) :**
కామారెడ్డి మున్సిపాలిటీ 40వ వార్డు కౌన్సిలర్ సాహెబ్ నాగమణిపై తెలంగాణ మున్సిపల్ చట్టం--2019 ప్రకారం అనర్హత వేటు వేయాలని కోరుతూ బొంబోతుల సుకుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజే శారు. కౌన్సిలర్ సమావేశాలకు గైర్హాజరు కావడం, వార్డులో పర్యటించకపోవడమే దీనికి కారణమని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమావేశాలకు గైర్హాజరు, వార్డు పర్యటనలు చేయలేదని ఆరోపణ తెలంగాణ మున్సిపల్ చట్టం--2019 ప్రకారం చర్యలు తీసుకోవాలని, కౌన్సిలర్‌పై అనర్హత. కామారెడ్డి మున్సిపాలిటీ 40వ వార్డు కౌన్సిలర్ సాహెబ్ నాగమణిపై తెలంగాణ మున్సిపల్ చట్టం--2019 ప్రకారం అనర్హత వేటు వేయాలని కోరుతూ బొంబోతుల సుకుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కౌన్సిలర్ సమావేశాలకు గైర్హాజరు కావడం, వార్డులో పర్యటించక పోవడమే దీనికి కారణమని ఫిర్యాదులో పేర్కొన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీ 40వ వార్డు కౌన్సిలర్ సాహెబ్ నాగమణిపై తెలంగాణ మున్సిపల్ చట్టం--2019 ప్రకారం అనర్హత వేటు వేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. బొంబోతుల సుకుమార్ గౌడ్ ఈ మేరకు ఫిర్యాదు చేశారు.



## ఘనంగా యువ నాయకుని జన్మదిన వేడుకలు..

**కొల్చారం జులై 20( నినాదం )**
అన్న అనగానే నేనున్నా నంటూ ముందుకు వచ్చి కులమత బేధం లేకుండా అందరిని ఆదుకునే వ్యక్తి, ఆపద సమయంలో ఆపద్బాంధవుడిలా తనకు తోచిన సహాయం చేస్తూ నేనున్నానంటూ ధైర్యం చెప్పే నైజం. సమాజంలో యువత ను చైతన్య పరచడంలో దిట్ట. రాజకీయాల్లో యువత ప్రవేశం అత్యంత ఆవశ్యకమని ముందుకు సాగుతున్న నేత. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఆకర్షితుడై రాష్ట్ర సాధనలో యువత పాత్ర అత్యంత ఆవశ్యకమైన రాష్ట్ర సాధన యువత చేతుల్లో ఉందని, తనదైన శైలిలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యువతను చైతన్యపరచడంలో అతని పాత్ర ప్రశంసనీయం. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయ ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ యువత విభాగ అధ్యక్షుడు తునుకులపల్లి సంతోష్ రావు జన్మదినం సందర్భంగా కొల్చారం మండలం యువత కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కొమ్ముల సురేష్, చిట్యాల యాదయ్య, కొమ్ముల యాద గౌడ, ఆరె రవీందర్, ధనరాజ్, పోతంశెట్టిపల్లి గ్రామ యువత, చిన్న గణపురం గ్రామ యువత కొల్చారం మండల యువత పాల్గొన్నారు.